[redacted]

# ప్రపంచ బ్యాంకు

సంప్రదించండి:ఢిల్లీలో :సుదీప్ మజుందార్ (91 11) 2461-7241
ఇమెయిల్: smozumdar@worldbank.org
వాషింగ్టన్‌లో:బెంజమిన్ క్రో (202) 473-5105
ఇమెయిల్: bcrow@worldbank.org

వార్తా ప్రకటన నం. 2005/511/ఎస్ఏఆర్

## భారత దేశంలో జల వనరుల రంగ యాజమాన్యానికి ప్రపంచ బ్యాంకు మద్దతు

*మహారాష్ట్ర జలవనరుల రంగ మెరుగుదల ప్రాజెక్టుకు లభిస్తున్న యుఎస్ 325 మిలియన్ డాలర్ల రుణం*

**వాషింగ్టన్, జూన్ 23, 2005–** మహారాష్ట్రలో జల వనరుల రంగంలో మెరుగుదల ప్రాజెక్టు (ఎండబ్ల్యుఎస్ఐపి) అమలు చేసేందుకు ప్రపంచ బ్యాంకు నేడు భారత ప్రభుత్వానికి యుఎస్ 325 మిలియన్ డాలర్ల సహాయాన్ని ఆమోదించింది. బహుళ రంగ ప్రణాళిక, అభివృద్ధి, జలవనరుల స్థిరమైన యాజమాన్యంలో రాష్ట్ర సామర్థ్యాన్ని మెరుగుపరచడం, నీటిపారుదల సేవల పంపిణీ, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

మహారాష్ట్ర భౌగోళికంగా దేశంలో రెండవ పెద్ద రాష్ట్రం. దేశంలో అత్యధిక జనాభా గల (97మిలియన్లు) మూడవ రాష్ట్రం. రాష్ట్ర జనాభాలో 58 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. వీరిలో 80 శాతం మంది తమ జీవనోపాధికి వ్యవసాయంపై ఆధారపడతారు. పేదరికం రేటు దాదాపు 32 శాతం ఉంటుందని అంచనా. నీటి లభ్యత అసమానంగా ఉన్నది. ఏడాదికి 40 నుంచి 100 రోజులు మాత్రమే వర్షం కురుస్తుంది. నీటి రంగంలో పెరుగుతున్న పోటీ, వేగంగా పెరుగుతున్న పట్టణ కేంద్రాలు, పరిశ్రమలు, నీటిపారుదల అందే వ్యవసాయం పేలవమైన పనితీరు, పేలవమైన నీటిపారుదల సేవల పంపిణీ, బహుళ రంగ మరియు జలవరుల సమగ్ర ప్రణాళిక, యాజమాన్యం లేకపోవడం వంటి సవాళ్లను మహారాష్ట్ర జలవనరుల రంగం ఎదుర్కొంటున్నది. మెరుగైన నీటిపారుదల సేవల పంపిణీ, నీటి ఉత్పాదకత వల్ల నీటిపారుదల అందే ప్రాంతం 22 శాతానికి, పంట దిగుబటి 5నుంచి 20 శాతానికి పెరుగుతుందని అంచనా.

'*ఈ ప్రాజెక్టు జలవనరుల యాజమాన్యం, నీటిపారుదల సేవల పంపిణీ మెరుగుర ద్వారా నీటి ఉత్పాదకతను గరిష్టం చేయడంతో స్థిరమైన ఆర్థిక అభివృద్ధి, పేదరిక నిర్మూలన లక్ష్యాలను సాధించడంలో తోడ్పడుతుంది*' అని ప్రపంచ బ్యాంకు **కంట్రీ డైరెక్టర్ మైఖేల్ కార్టర్** అన్నారు. '*ఈ ప్రాజెక్టు ఫలితంగా వ్యవసాయ ఆదాయాలు సగటున 49 శాతం పెరుగుతాయని అంచనా. వ్యవసాయంపై పూర్తిగా ఆధారపడుతున్న దాదాపు 33,610 వ్యవసాయ కుటుంబాలు ప్రాజెక్టు ముగింపు నాటికి దారిద్ర్య రేఖకు ఎగువన వస్తాయి.*'

ఎండబ్ల్యుఎస్‌పిలో ఈ క్రింది విభాగాలున్నాయి.

- **జలవనరుల రంగ సంస్థాగత పునర్మిర్మాణం మరియు సామర్థ్య నిర్మాణం–**ఈ విభాగం బహుళ రంగ ప్రణాళిక, అభివృద్ధి, నదీపరివాహక ప్రాంత ప్రాతిపదికగా రాష్ట్ర జలవనరుల యాజమాన్యం కోసం రాష్ట్ర సామర్థ్యాన్ని మెరుగుపరిచే సంస్థాగత సంస్కరణలపై దృష్టి కేంద్రీకరిస్తుంది.

- **నీటిపారుదల సేవల పంపిణీ మరియు యాజమాన్యం–** ఈ విభాగం నీటిపారుదల వ్యవస్థ పనితీరు, రైతులకు నీటిపారుల సేవల నాణ్యతను మెరుగుపరుస్తుంది. నీటి వినియోగదారుల సంఘాలు నీటిపారుదల పథకాల యాజమాన్యంలో సమర్థవంతంగా పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది. వ్యయవసూలును పెంచుతుంది. నీటి హక్కులను అమలు చేస్తుంది. వ్యవస్యాయ మద్దతు సేవల పంపిణీ స్థాయిని పెంచుతుంది. ఆయకట్టు ప్రాంతంలో దాదాపు 670,000 హెక్టార్లలో ఎంపికైన 286 నీటిపారుదల పథకాల పునరావాసానికి, ఆధునీకరణకు ఇది పూనుకుంటుంది. 291 ఆనకట్టల భద్రతను పెంచుతుంది. నీటి వినియోగదారుల సంఘాల సామర్థ్య నిర్వహణకు తోడ్పడుతుంది. నీటి యాజమాన్య పద్ధతులు, ఉపకరణాలను మెరుగుపరుస్తుంది. వ్యవసాయ మద్దతు సేవలను పటిష్టీకరిస్తుంది. సామాజిక మరియు పర్యావరణ యాజమాన్య ప్రణాళికను అమలుపరుస్తుంది.

- **వినూత్న పైలట్లు–** ఈ విభాగం 4 వినియోగదారుల కేంద్రీకృత అక్విఫర్ స్థాయి భూగర్భ జల యాజమాన్యానికి, నీటిపారుదల అందిన 4 వినూత్న వ్యవసాయ పైలట్ ప్రాజెక్టులకు మద్దతు నిస్తుంది.

- **ప్రాజెక్టు యాజమాన్యం–** ఈ విభాగం 1. రాష్ట్ర స్థాయి ప్రాజెక్టు తయారీ యాజమాన్య యూనిట్ మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందని ఏజెన్సీ ద్వారా ప్రాజెక్టు యాజమాన్య మరియు సమీక్షకు మద్దతు నిస్తుంది. 3. ప్రాజెక్టు చర్యల గురించి చైతన్యాన్ని ఏర్పరిచేందుకు, మహారాష్ట్ర రాష్టట జలవనరుల విధానం, మరియు సంస్కరణల కార్యక్రమానికి విస్తృత స్థాయి ఏకాభిప్రాయాన్ని నిర్మించేందుకు దోహదం చేస్తుంది.

ఎండబ్ల్యుఎస్ఐ కొన్ని వినూత్న చర్యలను చేపడుతుంది. అవి జాతీయ స్థాయిలో జల వనరుల రంగ యాజమాన్యంపై చెప్పుకోదగ్గ ప్రభావాన్ని చూపుతుంది. ఈ చర్యలలో రాష్ట్రంలో నీటిని వినియోగించే ఉప రంగాలలో నీటి హక్కుల ను ఏర్పర్చడం, నిర్వహించడం, పెద్ద ఎత్తున సరఫరా, ధరలు, మహారాష్ట్ర జలవనరుల రెగ్యులేటరీ అథారిటీ వంటివి ఉన్నాయని ప్రపంచ బ్యాంకులో సీనియర్ నీటిపారుదల ఇంజనీర్ ఆర్.ఎస్ పాథక్ అన్నారు. గత రెండు సంవత్సరాలుగా మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రపంచ బ్యాంకు సన్నిహితంగా పనిచేసింది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, మరియు బహుళ రాష్ట్ర జాతీయ వ్యవసాయ టెక్నాలజీ ప్రాజెక్టు అనుభవంపై ఆధారపడి ఏర్పరిచారు.

ప్రపంచ బ్యాంకు  రుణాన్నిచ్చే అంగమైన అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు (ఐబిఆర్‌డి) నుంచి  లభించే ఈ రుణానికి 20 సంవత్సరాల గడువు, 5 ఏళ్ల అనుగ్రహ కాలం ఉంటుంది.

*భారత దేశంలో ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలపై మరింత సమాచారం కోసం సందర్శించండి:*
*http://www.worldbank.org.in/*